క్లుప్తంగా

మోకాళ్లపై నిలబడి కార్మికుల నిరసన



బాన్సువాడ : ఆస్పత్రిలో పనిచేస్తున్న కార్మికులకు బకాయి పడ్డ వేతనాలు వెంటనే చెల్లించాలని శుక్రవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఏరియా ఆస్పత్రి ఎదుట కార్మికులు మోకాళ్లపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు దుబాస్ రాములు మాట్లాడుతూ ఏరియా ఆస్పత్రి, ఎంసీహెచ్‌లో పనిచేస్తున్న శానిటేషన్, పేషంట్ కేర్, సెక్యూరిటీ కార్మికులకు నాలుగు నెలలుగా వేతనాలు చెల్లించడం లేదని, వెంటనే బకాయి పడ్డ వేతనాలు చెల్లించాలని, వేతనాలు చెల్లించే వరకు పనులు బంద్ చేయనున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు రేణుక, సురేఖ, రాజు, భారతి పాల్గొన్నారు.

రసవత్తరంగా కుస్తీ పోటీలు



లింగంపేట(ఎల్లారెడ్డి) : మండలంలోని జల్దిపల్లి గ్రామంలో శుక్రవారం కుస్తీ పోటీలు ఆద్యంతం రసవత్తరంగా సాగాయి. ఈ పోటీల్లో టెంకాయ కుస్తీ నుంచి 3 తులాల వెండి కడెం వరకు పోటీలు నిర్వహించారు. కుస్తీ పోటీల్లో గెలుపొందిన వారికి నగదు బహుమతులు నిర్వాహకులు అందజేశారు. కుస్తీ పోటీలను చుట్టు ప్రక్కల గామాలను ప్రజలు తరలివచ్చి తిలకించారు.

తాగునీటి సమస్యకు చెక్



లింగంపేట(ఎల్లారెడ్డి) : మండల కేంద్రంలోని 5, 6 వార్డుల్లో తాగునీటి సమస్య ఏర్పడగా స్థానిక హైకోర్టు న్యాయవాది మహ్మద్ మొయిన్ అహ్మద్ ఖాద్రీ బోరు బావి తవ్వించారు. ఇప్పటివరకు ఖాద్రీ మండలంలోని ఆయా గ్రామాల్లో 50 వరకు బోరుబావులు తవ్వించి మోటార్లు బిగించి ప్రజల దాహం తీర్చారు. శుక్రవారం రెండు బోరు బావుల్లో నీరు రావడంతో కాలనీ వాసులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రవిగౌడ్, శ్రీకాంత్, రామచంద్రగౌడ్,సంగమేశ్వర్,వినోద్, భానుచందర్, మోహన్‌సింగ్, ప్రభాకర్, గణేష్, సంతోష్, బాలకిషన్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

వరికోతలు ప్రారంభం



బాన్సువాడ రూరల్ : మండలంలోని నిజాంసాగర్ ప్రధాన కాలువ కింది గ్రామాల్లో ముందస్తుగా సాగు చేసిన వరిపంటల కోతలు కొనసాగుతున్నాయి. కొయ్యగుట్ట, బోర్లం, దేశాయిపేట్, తిర్మలాపూర్ తదితర గ్రామాల్లో వరికోతలు ఊపందుకున్నాయి. దీంతో రోడ్లపై వరి కుప్పలు దర్శనమిస్తున్నాయి.

భారీమెజార్టీతో గెలిపించాలి



తాడ్వాయి(ఎల్లారెడ్డి) : రాబోయే ఎంపీ ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలు భారీ మెజార్టీతో గెలిపించేందుకు అందరు కృషిచేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి అన్నారు. మండలంలోని సంతాయిపేట్‌లో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పోతన్నగారి ప్రతాపరెడ్డి, యూత్ అధ్యక్షుడిగా భాస్కర్‌రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే కమిటీ సభ్యులు, అనుబంధ కమిటీలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, వర్కింగ్‌కమిటీ అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, నాయకులు శ్యాంరావు, అఖిల్‌రావు, ,మహేందర్‌రెడ్డి, వెంకట్‌రాంరెడ్డి, రాంచద్రం, అశ్వక్, లక్ష్మణచారీ, శ్రీకాంత్, నర్సారెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, నారాయణ తదితరులున్నారు.

రేపు బీఆర్ఎస్ సమావేశం

భిక్కనూరు : జిల్లా కేంద్రమైన కామారెడ్డిలో నిసత్య గార్డెన్స్‌లో ఈనెల 31వ తేది ఆదివారం బీఆర్ఎస్ నియోజవకర్గ స్థాయి కార్యకర్తల సమావేశం జరుగుతుందని భిక్కనూరు మండల బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధానకార్యదర్శి అత్తెల్లి శ్రీనివాస్ తెలిపారు.మాజీ మంత్రి హరీష్ రావు, మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ప్రభుత్వ విప్ గంప గోవర్దన్, జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్‌లు హాజరవుతున్నారన్నారు.

భక్తిశ్రద్ధలతో గుడ్‌ఫ్రైడే

- భక్తిశ్రద్ధలతో చర్చీల్లో ప్రార్థనలు

ఎల్లారెడ్డి(రూరల్): ఎల్లారెడ్డిలో గుడ్ ఫ్రైడే వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని సీఎస్ఐ చర్చిలో గుడ్ ఫ్రైడే సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో చర్చి ఫాదర్ తదితరులు పాల్గొన్నారు.

దోమకొండ : మండలంలోని సంఘమేశ్వర్‌లో శుక్రవారం గుడ్‌ఫ్రైడే వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. స్థానిక చర్చిలో రెవరెండ్ సావ శ్రీనివాస్ మాట్లాడారు. దోమకొండలోని చర్చిలో కూడా గుడ్ ఫ్రైడే జరుపుకున్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల చర్చి నిర్వాహకులు దాస్ ఎల్లం, సావ శ్రీనివాస్, జ్ఞానకుమారి, రాజ్‌కుమార్, మోహన్‌రెడ్డి, కమల, మరియమ్మ, రాజు, రాజయ్య పాల్గొన్నారు.

పిట్లం(జుక్కల్): మండల కేంద్రంలోని సీఎస్ఐ చర్చిలో శుక్రవారం గుడ్‌ఫ్రైడే సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. ఈ సందర్భంగా సీఎస్ఐ చర్చి అయ్యగార్లు జయరాజ్, వరదాస్ గుడ్‌ఫ్రైడే సందర్భంగా చర్చిలో ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో సీఎస్ఐ చర్చి సభ్యులు దేవదాస్, రాజ్ దీన్‌దయాల్, మద్దెల సంజీవ్‌రావు, బుర్రం తిమోతి, చేటారి బాల్‌రాజ్, పత్తేపురం సంజీవులు, జాన్ తదితరులు పాల్గొన్నారు.



ఎల్లారెడ్డి చర్చిలో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు

నిజాంసాగర్(జుక్కల్) : నిజాంసాగర్, మహమ్మద్ నగర్ మండల కేంద్రాల్లో గుడ్ ఫ్రైడేను శుక్రవారం క్రైస్తవులు ఘనంగా జరుపుకున్నారు. ఆయా మండలాలు, గ్రామాల్లో ఉన్న ప్రార్థన మందిరాలు, చర్చిల్లో ప్రత్యేక ప్రార్థన చేశారు. కార్యక్రమంలో పాస్టర్లు కరుణాకర్, సంజీవ్ సామెల్ తదితరులు ఉన్నారు.



దోమకొండలోని సంఘమేశ్వర్‌లో..



పిట్లం సీఎస్ఐ చర్చిలో..



మహమ్మద్‌నగర్ చర్చిలో..

పీఏసీఎస్‌లలో మహాజన సభలు



ఆర్గొండలో మాట్లాడుతున్న సొసైటీ ప్రతినిధి



రాజంపేటలో..

రాజంపేట : మండలంలోని రాజంపేట, ఆర్గొండ సొసైటీ పరిధుల్లో శుక్రవారం సొసైటీ అధ్యక్షులు కంది శివరాములు, నల్లవెల్లి అశోక్ ఆధ్వర్యంలో మహాజన సభలను నిర్వహించారు. ఈ సందర్భంగా సంబంధిత సీఈవోలు సాయిలు, వెంకటేశ్వర శర్మ ఆదాయ వ్యయాలను రైతులకు చదివి వినిపించారు. ఆర్గొండ సొసైటీ పరిధిలోని చిట్యాల గ్రామస్తులు తమ గ్రామంలో ఉప కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని సంబంధిత పాలకవర్గాన్ని కోరారు. రాజంపేట పీఏసీఎస్ పరిధిలో ఇటీవల వడగండ్ల వానకు నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ. 15వేల నష్ట పరిహారం అందించాలని అదే విధంగా రూ. 2 లక్షలు ఏకకాలంలో రుణమాఫీ చేయాలని మహాజన సభలో తీర్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్గొండ ఎంపీటీసీ సాగర్, సంబంధిత సొసైటీ డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

నియామకం



రాజంపేట : కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులుగా గుగ్లోత్ వినోద్ కుమార్ నియామకమయ్యారు. ఎల్లారెడ్డి నియోజవర్గం ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షుడు బెల్లయ్య నాయక్ జిల్లా అధ్యక్షుడు రానాప్రతాప్ సింగ్ జిల్లా ఉపాధ్యక్షులుగా గుగ్లోత్ వినోద్ కుమార్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎమ్మెల్యే మదన్ మోహన్ చేతుల మీదుగా గుగ్లోత్ నియామక పత్రాన్ని వినోద్ కుమార్ అందుకున్నారు. ఎల్లారెడ్డి డివిజన్ అధ్యక్షుడుగా బానోత్ మదన్‌లాల్ ఎన్నికై నట్లు పేర్కొన్నారు.

సిద్దగిరి సమాధి వద్దే అంగడి నిర్వహించాలి



మాట్లాడుతున్న కుల సంఘాల నేతలు

భిక్కనూరు : సిద్దరామేశ్వరాలయం బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రతి ఏడాది నిర్వహించే అంగడి (వారంతపు సంత)ని ఆదివారం ఊరడమ్మ-కుమ్మర్‌గల్లీ పటేల్ గల్లీ వద్ద ఉన్న సిద్దగిరి సమాధి వద్దే నిర్వహించాలని కుల సంఘాల నేతలు కోరారు. శుక్రవారం సిద్దగిరి సమాధి వద్ద సమావేశమైన అన్ని కులసంఘాల నేతలు మాట్లాడుతూ ఆచారం ప్రకారం ప్రతి ఏడాది బ్రహ్మోత్సవాల సందర్భంగా సిద్దగిరి సమాధి వద్దనే నిర్వహించాల్సి ఉన్నప్పటికీ కొందరు అంగడి బజారులో అంగడిని రెండేళ్లుగా బ్రహ్మోత్సవాల సమయంలో నిర్వహిస్తున్నారని ఇది పద్ధతి కాదన్నారు. అంగడిని సిద్దగిరి సమాధి వద్దే నిర్వహించాలని పంచాయతీ ఈవో మహేశ్‌గౌడ్‌కు వినతిపత్రం ద్వారా సూచించారు. అంగడి బజారులో ఈ ఆదివారం అంగడిని నిర్వహించవద్దని కుల సంఘాల నేతలు చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు తెలియజేశారు.

డీఎస్పీకి సన్మానం



తాడ్వాయి(ఎల్లారెడ్డి) : కామారెడ్డికి కొత్తగా వచ్చిన డీఎస్పీ నాగేశ్వర్‌రావును తాడ్వాయి ఆర్యవైశ్య సంఘం నాయకులు కలిశారు. మర్యాద పూర్వకంగా కలిసి డీఎస్పీని సన్మానం చేశారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పార్థికిశోర్, ఉపాధ్యక్షుడు కాశెట్టి శిబాబు, కోశాధికారి పడకంటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కాటిపల్లి లక్ష్మీపతి కలసిన వారిలో ఉన్నారు.

లింగాకర్షక బుట్టలపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న విద్యార్థులు

తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండలంలోని ఎర్రాపహాడ్‌లో శుక్రవారం గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ శివారులోని పంట పొలాల్లో వ్యవసాయ కళాశాల విద్యార్థులు లింగాకర్షక బుట్టలపై అవగాహన కల్పించారు. లింగాకర్షక బుట్టలు ఎలా తయారు చేయాలి, వాటి వల్ల ఉపయోగాలపై రైతులకు వివరించారు. వ్యవసాయ సాగులో రైతులు పాటించాల్సిన మెళకువలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రైతులు మల్లేశ్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, భాస్కర్, విద్యార్థులు విశ్వజ, ప్రీతి, శ్రేష్ఠ, స్వేత, శ్రీవిద్య, రైతులు పాల్గొన్నారు.

రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్‌కు..



బాన్సువాడ : రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పోరేషన్ చైర్మన్ కాసుల బాల్‌రాజ్‌ను శుక్రవారం పలువురు కలిసి సన్మానించారు. నియోజకవర్గానికి చెందిన పలువురు మున్నూకాపు సంఘం నాయకులు, వివిధ కుల సంఘాల నేతలు కాసుల బాల్‌రాజ్‌ను సన్మానించారు.

నిరుపేద యువతి పెళ్లికి సాయం



స్టీల్ సామగ్రిని అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

భిక్కనూరు : మండలంలోని కాచాపూర్ గ్రామానికి చెందిన నిరుపేద యువతి నిమ్మరాజు రేఖ వివాహానికి అవసరమైన స్టీల్ సామగ్రి, కిరాణా సామగ్రిని మాజీ ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ శుక్రవారం అందజేశారు. రేఖ వివాహం నిశ్చయం కాగా ఆమె కుటుంబం కడుబీదరికంలో ఉందని బీఆర్ఎస్ నాయకులు మాజీ ప్రభుత్వ విప్‌కు విన్నవించారు. దీంతో ఆయన స్పందించి సామగ్రిని అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు బాలకిషన్, శ్రీనివాస్ గౌడ్, భాగ్య, మండల కో-ఆప్షన్ సభ్యురాలు సుల్తానా పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు ఆహ్వానపత్రిక అందజేత



మాచారెడ్డి : మండలంలోని కాకుల గుట్ట తండాలో నిర్మించిన జగదాంబ, సేవాలాల్ ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వాన పత్రికను తండా వాసులు శుక్రవారం కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డికి అందజేశారు. కార్యక్రమంలో గజ్యా నాయక్ మాజీ సర్పంచ్ హంజీ నాయక్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకట్ రెడ్డి, మండల అధ్యక్షుడు సురేష్,గ్రామశాఖ అధ్యక్షుడు రఘు, రాజు ఉన్నారు.

సంక్షిప్తం

సెల్‌ఫోన్ అప్పగింత

మాచారెడ్డి : పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను ట్రేస్ జేసి శుక్రవారం మాచారెడ్డి ఎస్సై శ్రీనివాస్ గౌడ్ బాధితుడికి అప్పగించారు. మండలంలోని లచ్చాపేట గ్రామానికి చెందిన రవితేజ ఈ ఏడాది జనవరి 4న సెల్ పోగొట్టుకున్నాడు. 8న పోలీస్ ఠాణాలో ఫిర్యాదు చేశారని వివరించారు.

ముమ్మరంగా వాహనాల తనిఖీ

నిజాంసాగర్(జుక్కల్) : మండలంలోని సుల్తాన్‌నగర్ చౌరస్తా వద్ద శుక్రవారం సాయంత్రం స్థానిక ఎస్సై సుధాకర్ ఆధ్వర్యంలో వాహనాలను పోలీసులు ముమ్మరంగా తనిఖీ చేశారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ప్రైవేట్ వాహనాల్లో మద్యంతో పాటు డబ్బు రావాణాను అరికట్టేందుకు వాహనాల తనిఖీ చేపట్టామని ఎస్సై తెలిపారు.

విహారయాత్రకు విద్యార్థులు



నిజాంసాగర్(జుక్కల్) : మండలంలోని అచ్చంపేట ఆదర్శ మోడల్ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు శుక్రవారం విహారయాత్రకు వెళ్లారు. పీఎంశ్రీ కార్యక్రమంలో భాగంగా సమతామూర్తి, శాంతివనం వంటి ప్రదేశాలను చూపించేందుకు విహారయాత్రకు తీసుకెళ్లామని మోడల్ ప్రిన్సిపాల్ చంద్రకళ తెలిపారు.

అంతిమయాత్ర వాహనం అందజేత..



కామారెడ్డి టౌన్ : పట్టణంలోని గొల్లవాడ కబరస్తాన్ నిర్వాహకులకు రాజారెడ్డి జనసేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో అంతిమయాత్రకు ఉపయోగించే రథన్ని శుక్రవారం అందజేశారు. కబరస్తాన్ నిర్వాహకులు మాట్లాడుతూ పట్టణంలోని పేద ముస్లింలకు ఈ వాహనం ఉపయోగపడుతుందని వారు పేర్కొన్నారు.

కేంద్రబలగాల కవాతు



భిక్కనూరు : మండలంలోని పెద్దమల్లారెడ్డి గ్రామంలో లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా కేంద్ర పోలీస్ బలగాలతో పాటు జిల్లాకు చెందిన పోలీసులు శుక్రవారం కవాతు నిర్వహించారు. డీఎస్పీ రంగనాథ్, సీఐ సంపత్‌కుమార్, ఎస్సై సాయికుమార్ ఆధ్వర్యంలో గ్రామంలోని అన్ని వీధుల్లో కవాతు నిర్వహించారు.

బీఆర్ఎస్‌కు మూకుమ్మడి రాజీనామాలు

బీబీపేట : మండలంలో బీఆర్ఎస్ పార్టీకి నాయకులు మూకుమ్మడి రాజీనామాలు చేశారు. బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు చెల్లాపురం వెంకట్‌గౌడ్‌తో పాటు బీబీపేట బీఆర్ఎస్ పార్టీ గ్రామాధ్యక్షుడు శివ్వోళ్ల పర్శరాంలు, జనగామ గ్రామాధ్యక్షుడు కప్పెర సిద్దరాంరెడ్డి, తుజాల్‌పూర్ గ్రామాధ్యక్షుడు భూమాగౌడ్ పార్టీ సభ్యత్వంతో పాటు పదవులకు శుక్రవారం రాజీనామా చేశారు. ఈ సందర్భంగా వెంకట్‌గౌడ్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల కోసం పున:సమీక్ష చేసుకోకముందే మళ్లీ మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్‌కు ఎన్నికల ఇన్‌చార్జి ఇవ్వడం సరికాదన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్ ఓటమికి గల కారణాలను తెలుసుకోకముందే మళ్లీ ఇన్‌చార్జి ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. త్వరలోనే తదుపరి కార్యచరణ ప్రకటిస్తామని అన్నారు.

బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి..

లింగంపేట(ఎల్లారెడ్డి) : లింగంపేట మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి వడ్ల రాంచందర్ మండల ప్రధాన కార్యదర్శి పదవికి శుక్రవారం రాజీనామా చేశారు. పార్టీలో సరైన గుర్తింపు లేకపోవడం, వ్యక్తిగత కారణాల వల్ల ప్రధాన కార్యదర్శి పదవికి రాజీనామా చేసినట్లు తెలిపారు. త్వరలో భవిష్యత్తు ప్రణాళికను ప్రకటిస్తానని పేర్కొన్నారు.

యువత రాజకీయాల్లోకి రావాలి



షబ్బీర్‌అలీతో కాంగ్రెస్ నాయకులు

భిక్కనూరు : యువత రాజకీయాల్లోకి రావాలని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ పిలుపు నిచ్చారు. శుక్రవారం కామారెడ్డి జిల్లా తెలంగాణ జాగృతి జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్ ఆ పార్టీకి రాజీనామా చేసి ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. అలాగే తెలంగాణ జాగృతి జిల్లా నాయకులు పెద్దబచ్చగారి నవీన్‌రెడ్డి, తాటిపాముల నితీష్‌గౌడ్ కూడా కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా షబ్బీర్‌అలీ మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణలో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని దీనికి ప్రజలతో పాటు యువత పూర్తిగా సహకరించాలన్నారు. జహీరాబాద్ ఎంపీగా కాంగ్రెస్ అభ్యర్థి సురేష్‌షెట్కర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా యువజన విభాగం జిల్లా ఇన్‌చార్జి ఇలియాస్, ఎంపీపీ గాలిరెడ్డి, పీసీసీ కార్యదర్శి ఇంద్రకరణ్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు మద్ది చంద్రకాంత్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బీంరెడ్డి, కిసాన్ విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు కుంట లింగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బల్యాల సుదర్శన్, ఎన్ఆర్ఐ జిల్లా కన్వీనర్ సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

రైతాంగాన్ని ఆదుకోవాలి



సీఎం రేవంత్‌రెడ్డిని సన్మానిస్తున్న పీసీసీ కార్యదర్శి ఇంద్రకరణ్‌రెడ్డి

భిక్కనూరు : ఇటీవల మండలంలో కురిసిన వడగండ్లవానతో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని భిక్కనూరు మండల కాంగ్రెస్ నేతలు ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డిని శుక్రవారం హైదరాబాద్‌లో కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డిని సత్కరించారు.సీఎంను కలిసిన వారిలో కాంగ్రెస్ కిసాన్ విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు కుంట లింగారెడ్డి, పీసీసీ కార్యదర్శి ఇంద్రకరణ్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బల్యాల సుదర్శన్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బీంరెడ్డి, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రకాంత్‌రెడ్డి, ఎన్ఆర్ఐ సెల్ జిల్లా కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, ఎంపీపీ గాలిరెడ్డి ఉన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం





లక్ష్మాపూర్‌లో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సొసైటీ కార్యదర్శి విశ్వనాథం, లింగంపేటలో..

ఎల్లారెడ్డి రూరల్ : ఎల్లారెడ్డి మండలంలోని లక్ష్మాపూర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ సీఈవో విశ్వనాథం శుక్రవారం ప్రారంభించారు. రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యాన్ని విక్రయించాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

లింగంపేట(ఎల్లారెడ్డి) : మండలంలోని పొల్కంపేట, శెట్పల్లిసంగారెడ్డి గ్రామాల్లో ప్రాథమిక వ్యవసాయ సహకారం సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం సీఈవో శ్రీనివాస్ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, సిబ్బంది ప్రసాద్, చంద్రకాంత్, రైతులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక




కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న షబ్బీర్ అలీ

మాచారెడ్డి : మండలంలోని చుక్కాపూర్ బీఆర్ఎస్ గ్రామ శాఖ యువజన విభాగం అధ్యక్షుడు శేఖర్ గౌడ్ శుక్రవారం ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనారిటీ శాఖల సలహాదారు షబ్బీర్ అలీ సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. కాంగ్రెస్ షబ్బీర్ అలీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బ్రహ్మానందరెడ్డి, నాయకులు శ్రీనివాస్ గౌడ్, నరేష్ గౌడ్, బాల్ నర్సు, బాల్ కిషన్, నారాగౌడ్, నర్సగౌడ్, రాజా గౌడ్, నవీన్ ఉన్నారు.

ఆధ్యాత్మికం

ప్రారంభానికి ముస్తాబైన రామాలయం



మాచారెడ్డి : మండలంలోని అక్కాపూర్ లో 14 సంవత్సరాలుగా దాతల విరాళాలతో నిర్మిస్తున్న రామాలయం ఇటీవల పూర్తై ప్రారంభానికి ముస్తాబైంది. నేటి నుంచి మూడు రోజుల పాటు ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై సీతారాముల కృపకు పాత్రులు కావాలని నిర్వాహకులు కోరారు.

శబరిమాత ఆశ్రమంలో పల్లకీ సేవ



తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండల కేంద్రంలోని శబరిమాత ఆశ్రమంలో శుక్రవారం భక్తులు పల్లకీసేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. శబరిమాత ప్రతిమ, దివ్యసమాధి, పాదుకలను రకరకాల పూలతో అందంగా అలంకరించి పూజలు చేశారు. శబరిమాత చిత్రపటం, పాదుకలను పల్లకీలో ఉంచి ఆశ్రమం ఆవరణలో భక్తిశ్రద్ధలతో పల్లకీ సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు సిద్ధిరాములు, బాపురావు, సిద్దారెడ్డి, గంగారాం, రాములు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ అభ్యర్థిని గెలిపించాలి



మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

ఎల్లారెడ్డి(రూరల్) : జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని జహీరాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గం ఇన్‌చార్జి కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి రమణారెడ్డి అన్నారు శుక్రవారం ఎల్లారెడ్డిలో నిర్వహించిన ఎల్లారెడ్డి నాగిరెడ్డిపేట బీజేపీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ మే 13న జరగనున్న ఎంపీ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో బీబీ పాటిల్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీ బీబీ పాటిల్ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాణాల లక్ష్మారెడ్డి, డా మర్రి రాం రెడ్డి, పార్లమెంట్ ప్రభారీ బద్దం మహిపాల్ రెడ్డి, శక్తి కేంద్ర ఇంచార్జ్‌లు తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలోని అశోక్‌నగర్‌లో..

కామారెడ్డి టౌన్ : పార్లమెంట్ ఎన్నికల్లో జహీరాబాద్ ఎంపీ స్థానం బీజేపీ గెలుపు ఖాయమని కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో అశోక్‌నగర్ కాలనీలో జహీరాబాద్ బీజేపీ ఎన్నికల కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్ తదితరులున్నారు.